



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 6 జూలై 2025 పేజీలు 10


## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రాంచందర్ రావు బాధ్యతల స్వీకరణ

### శుభాకాంక్షలు తెలిపిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 5): బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా రాంచందర్ రావు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ – “రాష్ట్రంలో బీజేపీని మరింత బలోపేతం చేయడంలో రాంచందర్ రావు నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుంది. ఆయనతో పార్టీకి నూతన ఊపొస్తుంది. సమష్టిగా పనిచేసి బీజేపీని ప్రజల హృదయాలలోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నాం” అని అన్నారు. రాష్ట్రంలో బీజేపీని ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఈటల పిలుపునిచ్చారు.

### మణికొండ మున్సిపల్‌ని

# ఆదర్శవంతంగా మార్చుకుందాం

## మణికొండలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 5)ః మణికొండ మున్సిపల్‌ని ఆదర్శ వంతంగా మార్చుకుందాం అని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని 777 లక్షల రూపాయలతో పలు అభి వృద్ధి పనులకు శంకుస్థాపన మరి యు ప్రారంభోత్సవాలు మున్సిపల్ కమి షనర్ ప్రదీప్ కుమార్ ఆద్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ముఖ్య అతిథాగా విచ్చేసి ప్రారంభించారు. మిగతా 2లో

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా షాద్‌నగర్ : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 05): షాద్‌నగర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోయి అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శనివారం మున్సిపల్ పరిధిలోని ఆరు వార్డుల్లో రు.21 కోట్ల 58 లక్షల 75 వేల నిధులతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మిగతా 2లో



## స్త్రీలకు ఉన్న ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలి

- మహిళా సంఘాలకు రుణాలను అందించాలి
- ప్రభుత్వం లక్ష్యాలను నెరవేర్చాలి : జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జులై 05)ః మహిళలు, రైతు రుణాలు మరియు రాష్ట్ర, కేంద్ర పథకాల రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ అన్నారు. యువత మరియు స్త్రీలకు ఉన్న ఉపాధి అవకాశాల పై వారికి అవగాహన కల్పించి అన్ని రంగాలలో వారి అభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని జిల్లా అదనపు కలెక్టర్ బ్యాంక్ అధికారులకు సూచించారు. శనివారంవీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జరిగిన త్రైమాసిక డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. మిగతా 3లో

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలి - పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కే లలిత దేవి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 05)ః వర్షాలు పడుతున్న నేపథ్యంలో సీజన్ వ్యాధుల ప్రభలిస్తాయని అందుకు వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె. లలితా దేవి పేర్కొన్నారు. శనివారం ఐడిఓసి కాంప్లెక్స్ లోని మీటింగ్ హాల్ నందు సబ్ యూనిట్ ఆఫీసర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, పురుష ఆరోగ్య కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మిగతా 3లో

## రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి
- ఏర్పాట్లను పరిశీలించి వివ రాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్
- ఫార్మాసిటీ రైతులకు ఇవ్వడానికి ప్లాట్లు సిద్ధం



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 05): రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ ఫార్మాసిటీకోసం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట్, ముచ్చర్ల, పంజగూడ రెవెన్యూ గ్రామాలు, యాచారం మండలంలోని కుర్మిద్ద, మేడిపల్లి, నానక్‌నగర్, తాడిపత్తి రెవెన్యూ గ్రామాలకు సంబంధించి రైతుల నుండి సేకరించారు. మిగతా 2లో

# పోలీసు పహారా మధ్య ఎంకేపల్లి భూముల సర్వే

## మాకు న్యాయం చేసే వరకు ఈ భూమిలో సర్వే చేయొద్దు భూ నిర్వాసితులు







మొయినాబాద్ మేజర్ న్యూస్( జులై 5 ) గత కొన్ని నెలలుగా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంకేపల్లి రెవెన్యూ లో గల 99 ఎకరాల 14 గుంటల ప్రభుత్వ భూమి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోశాల నిర్మించేందుకు నిర్ణయించిన విషయం తెలిసింది శనివారం ఆ భూములు సుమారు 200 మంది పోలీసుల ప్రహర మధ్య చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ హెచ్ఎండిఏ అధికారులు సర్వే చేయించారు విషయం తెలుసుకున్న ఎంకేపల్లి గ్రామంలోని భూనిర్వాసిత రైతులు సంఘటన స్థలానికి చేరుకొని భూములు కోల్పోతున్న మా నిరుపేద రైతు కుటుంబాలకు న్యాయం చేసేంతవరకు ఈ భూములు సర్వే చేయొద్దని అధికారులను పోలీసులను ప్రాదేపడ్డారు సుమారు 70 సంవత్సరాలుగా మా పూర్వీకుల నుండి ఈ భూములను నమ్ముకొని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మా నిరుపేద కుటుంబాలను చిన్నాభిన్నం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా భూములు లాక్కుంటున్నారని లబోదిబోమన్నారు మేము సాగు చేసుకుంటూ ఆ భూములను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చాము కాబట్టే ఇప్పటికీ ఆ భూములు మిగిలి ఉన్నాయని వారు అన్నారు మేము గనక భూముల్లో కబ్జాలో లేకుంటే ఎప్పుడో ఆ భూములు హైదరాబాద్ కు చెందిన బడా బాబులు ఎవరో ఒకరు కబ్జా చేసి కనీసం ప్రభుత్వ భూమి అని చెప్పుకోవడానికి కూడా లేకుండా చేసేవారని అన్నారు అది దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా ప్రభుత్వం మా కుటుంబాలను బజారుపాలు కాకుండా మాకు చేయాల్సిన న్యాయం చేసిన తర్వాతనే ఆ భూములు సర్వే చేయాలని అన్నారు కాంగ్రెస్ ను ఓటు వేస్తే మా నిరుపేద కుటుంబాలను ముఖ్యమంత్రి రోడ్డున పడేసి మహిళలను ఏడిపిస్తున్నారని ఈ ప్రభుత్వం తొందరలోనే కూలిపోతుందని శాపనార్ధాలు పెట్టారు.

# కబ్జాదారులపై వెంటనే చర్య తీసుకోవాలని కమిషనర్‌కు వినతి

- బాలాపూర్‌లో అక్రమంగా వెంచర్లు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి
- ఎమ్మార్పీఎస్ నాయకులు బోర్ర రవి మాదిగ మస్కూరు సుధాకర్ మాదిగ






బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 05):బాలాపూర్, మల్లాపూర్ గ్రామంలో అక్రమంగా వెంచర్లు నిర్వహిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు బోర్ర రవి మాదిగ మస్కూర్ సుధాకర్ మాదిగ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.బాలాపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 272, 273, 275,276, 277, 278, 281మల్లాపూర్ లో 59 సర్వే నెంబర్లు ఎలాంటి అనుమతులు లేకుండా మున్సిపల్ చట్ట విరుద్ధంగా వెంచర్లు వేస్తున్నారు. ఈ అన్యాక్రాంత అక్రమదారులపై కమిషనర్ పి సరస్వతి దృష్టికి తీసుకుపోగా దాదాపు నెల రోజులు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా తూతూ మంత్రంగా వివరిస్తున్నారని, ఏదో సాకుతో తప్పించుకోవడం జరుగుతుందని వారు అన్నారు. అదేవిధంగా ప్రజా సమస్యలపై కమిషనర్ కు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తకుండా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని అన్నారు. కమిషనర్ కి ఇది సరైన పద్ధతి కాదని అక్రమ వెంచర్లపై ఎన్నిసార్లు ఫీల్డ్ ఎంక్వయిరీ చేయమని కోరిన కొంతమంది ప్రజాప్రతినిధులు తమపై ఒత్తిడి చేస్తున్నారని కమిషనర్ సిబ్బంది తెలియజేస్తున్నారని, ప్రజాప్రతినిధుల పేర్లు త్వరలోనే తెలియజేస్తామని అన్నారని పేర్కొన్నారు. కమిాషనర్ అక్రమంగా వెంచర్లు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోతే కమిషనర్ ఛాంబర్ ముందు నిరసన తెలియజేయాల్సి వస్తుందని కమిషనర్ కు విజ్ఞప్తి చేస్తూ ఉన్నాం డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ అవినీతి అక్రమ వెంచర్లపై చర్యలు కమిషనర్ తీసుకోకుంటే అక్రమ వెంచర్ వారితో లంచాలు తీసుకున్నట్లుగా వారి మద్దతు ఉన్నట్లుగా భావించవలసి వస్తుందని హెచ్చరించారు.

# సబితా ఇంద్రారెడ్డి కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

## మున్సిపల్ కమిషనర్‌కు బిజెపి నాయకుల వినతి పత్రం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 05):జల్ పల్లి మున్సిపాలిటీ 20వ వార్డు సబితా ఇంద్రారెడ్డి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని జల్ పల్లి బిజెపి అధ్యక్షులు టి మనోజ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ ను కోరారు. ఈ మేరకు శనివారం జల్ పల్లి బిజెపి నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకట్రామ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీలో సబితా ఇంద్రారెడ్డి కాలనీ ఏర్పడి కొన్ని సంవత్సరాలు గడుస్తున్న కాలనీలో ఇప్పటికీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, వీధిలైట్లు లేక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న మట్టి రోడ్లు కురుస్తున్న వర్షాలతో గుంతలుగా ఏర్పడి, ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు కలుగుతుందన్నారు. ఈ నెలలో బోనాల పండుగ ఉందని, రోడ్లు అద్వానంగా ఉండడంతో ఆడపడుచులు బోనాలతో ముత్యాలమ్మ ఆలయానికి వెళ్లే పరిస్థితి లేదని, బోనాల పండుగ సమీపిస్తున్న సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి కాలనీలో రోడ్డు సమస్యను పరిష్కరించి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని కమిషనర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేవైఎం కార్యవర్గ సభ్యులు బోడ హరికృష్ణ, బీజేవైఎం యువ నాయకులు వీరబత్తిని రాజేందర్, బిజెపి నాయకులు వడ్ల ప్రభాకర్ చారి, కాలనీ ప్రజలు వెంకటేష్, పరమేష్, శ్రీనివాస్, కృష్ణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

**మొదటిపేజీ తరువాయి...** భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు వారి అంగీకారం మేరకు ప్రభుత్వం భూనష్టంతో పాటు అదనంగా ప్రతి ఎకరానికి 121 గజాల స్థలం అభివృద్ధి చేసి ప్లాట్లు ఇవ్వడానికి సిద్ధం చేశారు. మీర్‌ఖాన్ పేట్ రెవెన్యూలోని సర్వే నంబర్ 120, పంజగూడ 90 రెవెన్యూలో సర్వేనంబర్‌లలో ప్రభుత్వం సుమారు 642 ఎకరాలలో టీజీఐఐసీ లేఔట్ సిద్ధం చేశారు. రైతుల నుండి సేకరించిన భూమికి పరిహారంగా ఎకరానికి 121 గజాల చొప్పున ఇవ్వడానికి రైతులకు ప్రొసిడింగ్‌లు అందించారు. లాటరీ ద్వారా రైతులకు ప్లాట్లు అందించడానికి సర్వం సిద్ధం చేశారు. సోమవారం ఉదయం 9 గంటలకు లబ్దిదారుల సమక్షంలో పటిష్టమైన భద్రతతో లాటరీ ప్రక్రియ నిర్వహించనున్నారు. శనివారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పర్యవేక్షించి,వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కందుకూరు, ఇబ్రాహింపట్నం ఆర్డీవోలు జగదీశ్వర్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, కందుకూరు తహసీల్దార్ గోపాల్, ఇబ్రాహింపట్న ఏసీపీ రాజు, టీజీఐఐసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

★భూ నిర్వాసితులకు 7 వ తేది నుండి 10 తేది వరకు భూ యజమానుల సమక్షంలో లాటరీ ద్వారా ప్లాట్లు కేటాయించడం జరుగుతుందని, రైతులు గతంలో జారి చేసిన ప్లాట్ పట్టా సర్టిఫికెట్,ఆధార్‌కార్డు, పాన్‌కార్డు( లేనిచో పారం 60), ఫారం 32 ఏ, పాస్‌పోటోలు 2 తమ వెంట తీసుకరావాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా షాద్‌నగర్ : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**మొదటిపేజీ తరువాయి...** ఆయా వార్డులో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి పార్టీలకు అతీతంగా ప్రజలు తరలిరావడం పట్ల ఎమ్మెల్యే సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పనులు చేసినపుడే గ్రామీణ స్థాయి నుండి పట్టణాలు కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతాయని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో గత ప్రభుత్వ పాలకులు నాణ్యత లేని పనులు నిర్వహించిన కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మాస్టర్ ప్లాన్ సరిగా లేకపోవడంతో ఇంజనీరింగ్ వ్యవస్థ సరైన నిర్ణయాలు తీసుకోలేకపోయారని తద్వారా సిసి రోడ్లు పూర్తిగా ధ్వసం అయ్యాయన్నారు. గత కాంట్రాక్టర్ల పనితీరు అనాటి పాలకుల లాభాపేక్ష రెండు కలవడంతో పనుల్లో నాణ్యత లోపించిందని విమర్శించారు. ప్రస్తుతం మున్సిపల్ పరిధిలోని పార్కులను, సిసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ వంటి పనులను పరిగ ణలోనికి తీసుకుని ప్రజలు మెచ్చిన విదంగా వాటిని చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ విశ్వం, సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, రఘునాయక్, అందెమోహన్, పులిమామిడి శ్రీశైలం గౌడ్, రాజేశ్ గౌడ్, ఇబ్రాహిం, జమ్రుద్‌ఖాన్, సర్వర్‌పాషా, శ్రావణి, సీఎస్కే శ్రీనివాస్‌రెడ్డి, రమాదేవి,జకీరుద్దీన్, ముబారక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపల్‌ని ఆదర్శవంతంగా మార్చుకుందాం






**మొదటిపేజీ తరువాయి...** దీనిలో భాగంగా శివనగర్ వార్డు నెంబర్ 18లో 42 లక్షల రూపాయలతో కమ్యూనిటి హ ల్ ప్రారంభం, 100 లక్షలతో అల్కాపూర్ పార్కు 1లో జరుగుతున్న వాల్ పెయింటింగ్ మరియు అభివృద్ధి పనులు, 75లక్షల నిధులతో ఏర్పాటుచేసిన 7వ వార్డులోని స్పెక్ట్రాం విల్లాస్ వద్ద ఏర్పాటు చేసిన బాక్స్ కలవాట్ ప్రారంభం, వెంకటేశ్వర కాలనీలో 50లక్షల నిధులతో సిసి పనులకు శంకుస్థాపన, 50లక్షల నిధులతో 6వ వార్డులోని అలిజపూర్ రోడ్డులో సెంట్రల్ మీడియం ప్రారంభం, 60లక్షలతో 17వ వార్డులోని తిరుమల హిల్స్ పార్కు ప్రారంభం, 125లక్షల నిధులతో ఏర్పాటుచేసిన 14వ వార్డులోని శివాజినగర్ కమ్యూనిటి హ ల్, 250 లక్షలతో 13వ వార్డులోని మణికొండ మర్రిచెటుట వద్ద కమ్యూనిటి హ ల్‌ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మేనేజర్ శ్రీధర్, డి.ఈ. శివసాయి, ఏ.ఈ.ఈ. సంజయ్, మాజీ కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు, కాలనీవాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మొదటిపేజీ తరువాయి...** ప్రస్తుతం వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ కేసులు ప్రబలే అవకాశం ఉంటుందని సబ్ యూనిట్ ఆఫీసర్లు వారి వారి పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎప్పటికప్పుడు సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. మలేరియా లేదా డెంగ్యూ కేసులు నమోదైనట్లయితే వెంటనే కుటుంబంలోని వారికి చుట్టుపక్కల వారికి రక్త పూతల సేకరించి రోగ నిర్ధారణ పరీక్షలు చేయడమే కాక ఆ పరిసరాలలో యాంటీ లార్వల్ చర్యలు చేపట్టాలని సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్ లు ఆసుపత్రికి వచ్చే పేషంట్లు ప్రైవేటుకు వెళ్లి పరీక్షలు చేసుకోకుండా అన్ని రకాల పరీక్షలు కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో గాని లేదా రక్తపూతలు సేకరించి టీ హబ్‌కు పంపించి పరీక్షలు చేయించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ టెక్నీషియన్లు పేషెంట్‌కు చేసిన రోగ నిర్ధారణ పరీక్షలు అన్నీ



కూడా రికార్డులలో నమోదు చేయాలని, ల్యాబ్ ను శుభ్రంగా ఉంచుకుంటూ ల్యాబ్ లోని పరికరాలన్నింటినీ కూడా ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని, ల్యాబ్‌లోని అన్ని పరికరాలు కూడా పనిచేసే స్థితిలో కండిషన్‌లో ఉంచుకోవాలని గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మనం ఉన్నాం కాబట్టి మనం ఎక్కడ అజాగ్రత్త వహించకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించేలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించే విధంగా ప్రజలలో అవగాహన కలిగించాలని, వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు, మరియు ఆహార పదార్థాలు లేదా నీటి కాలుష్యం ద్వారా వ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవడమే కాక ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎం ఎచ్ఓలు డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ డెమో శ్రీనివాసులు, ఎఎంఓ సత్యం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మలేరియా నియంత్రణ సిబ్బంది పాల్గొన్నారు.

# స్త్రీలకు ఉన్న ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలి

**మొదటిపేజీ తరువాయి...** బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.అన్ని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల బ్యాంకు లింకేజ్ రుణాలు పెండింగ్ పెట్టకుండా మంజూరు చేయాలని జిల్లాఅదనపు కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... స్వయం సహాయక సంఘాల రుణాలను శీఘ్రంగా అందించాలని తెలిపారు. బ్యాంకులకు నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని సంబంధిత బ్యాంకు అధికారులను ఆదేశించారు. సామాజిక , ఆర్థిక స్థిరత్వం సాధించడంలో మహిళల పాత్రను పెంపొందించేందుకు రుణాలు అందించాలని, రుణాలను ఇచ్చే ప్రక్రియలో పారదర్శకత, వేగం అవసరమని స్పష్టం చేశారు. బ్యాంకులు, రుణగ్రహీతల మధ్య సమన్వయానికి ప్రాధాన్యం ఇచ్చి, అవసరమైన చోట ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకోవాలని సూచించారు. రుణాల మంజూరులో సమస్యలు ఎదురవుతున్న చోట వాటిని వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత బ్యాంకర్ల దే నని అన్నారు. ఈ సంవత్సరానికి గాను 8,527 .05 కోట్లు నిర్ధారించా బడినదని తెలిపారు. అందులో 7,432.53 కోట్లు ప్రాధాన్యత రంగాలకు, 5,633.07 కోట్లు వ్యవసాయ రంగానికి నిర్ధారించబడినదని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల ద్వారా సామాజిక ప్రయోజనాలను సాధించడానికి బ్యాంకుల సహకారం కీలకమని అదనపు కలెక్టర్ స్పష్టంచేశారు. బ్యాంకర్లు అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందించి ఆదుకోవాలని, పి.ఎం.ఇ.జి.పి., పి.ఎం.ఎఫ్.ఎం.ఇ. ఋణాలు లబ్దిదారులకు సకాలంలో అందించాలని సూచించారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు నూరు శాతం ప్రజలకు డిజిటల్ సేవలు అందించేలా కృషి చేయాలని, దీనికి బ్యాంకులు ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. బ్యాంకు లకు నిర్ధారించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేసేలా బ్యాంకర్లు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ 2025-26 వార్షికరుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి,ఆర్‌బీఐ తానియా, నాబార్డ్ మేనేజర్ హర్ష,జిల్లా పరిశ్రమల అధికారి మహేశ్వర్, ఎస్సి కార్పొరేషన్ బాబు మోజెస్, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీసిన బోటింగ్

- విల్డర్‌నెస్ రీసార్ట్‌లో ఘటన
- కొంత కాలంగా అక్రమంగా కొనసాగుతున్న బోటింగ్
- ఇల్లీగల్ రీసార్ట్‌లో బోటింగ్ చేస్తూ ఇద్దరు మహిళల ప్రాణాలు బలి





బోట్ మునిగి మృతి చెందిన మహిళలు

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 05)**: అది అక్రమ రీసార్ట్.. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి మరీ రీసార్ట్‌ను నిర్మించారు. ఈ రీసార్ట్ నిర్మాణ దశ నుండే అక్కడ ఏదో ఒక సంఘటన జరుగుతూనే ఉంది. అక్రమంగా కొనసాగుతున్న రీసార్ట్‌ను తొలగించాలని స్థానికులు ఎంతో ప్రయత్నం చేశారు. గ్రామ స్థాయి అధికారి నుండి కలెక్టర్ వరకు ఫిర్యాదులు చేశారు. అయినా కూడా దాన్ని తొలగించలేకపోయారు. పూర్తిగా నిబంధనలకు విరద్దంగా కొనసాగుతున్న విల్డర్‌నెస్ రీసార్ట్‌పై ఏ ఒక్క అధికారి కూడా చర్యలు తీసుకోలేదు. గతంలో రీసార్ట్ నిర్మాణ దశలోనే అప్పటి తహసిల్దార్ చర్యలు తీసుకున్నాడు. కాని అతను రీసార్ట్‌పై చర్యలు తీసుకున్న వారం రోజులలోనే బదిలీ అయ్యాడు. అప్పటి నుండి ఏ ఒక్క అధికారి కూడా ఆ రీసార్ట్ జోలికి వెళ్లలేదు. ఎందుకంటే ఆ రీసార్ట్ వెనుక ఓ బడా నాయకుడు చక్రం తిప్పుతున్నాడు.. అంతేకాకుండా ఎలాంటి అనుమతులు లేకుండా సర్పన్‌పల్లి ప్రాజెక్టులో ధర్జాగా ఇల్లీగల్ బోటింగ్ కొనసాగిస్తున్నారు. ఈ బోటింగ్ నిర్వహించేందుకు ఎలాంటి అనుమతులు పొందకుండా ఇష్టానుసారంగా కాలం చెల్లిన బోటులతో బోటింగ్ నిర్వహిస్తున్నారు. ఈ బోటింగ్ ఇద్దరు మహిళల నిండు ప్రాణాలు బలి తీసుకున్నాయి. వివరాలలోకి వెళితే... వీకెండ్ కావడంతో శనివారం బీహార్‌కు చెందిన ఒక కుటుంబ సభ్యులు వెల్డర్‌నెస్ రీసార్ట్‌కు వచ్చారు. వారు సాయంత్రం రీసార్ట్‌కు చేరుకొని ఎంజాయ్ చేశారు. అనంతరం సర్పన్‌పల్లి ప్రాజెక్టులో బోటింగ్ చేద్దామని ఇద్దరి పిల్లలతో పాటు ఇద్దరు మహిళలు బోట్‌లో ప్రాజెక్టులోకి వెల్లారు. చెరువులోకి వెళ్లిన తరువాత వర్షపు గాలి రావడంతో బోటు మునిగింది. దీంతో ఇద్దరు పిల్లలతో పాటు మహిళలు కూడా అందులో పడిపోయారు. వెంటనే రీసార్ట్ నిర్వహకులు వారినికాపాడే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నంలో ఇద్దరు పిల్లలను కాపాడగా మరో ఇద్దరు మహిలలను కాపాడే ప్రయత్నం చేయగా అంతలోనే వారు నీటిలో మునిగి మృతి చెందారు. మృతి చెందిన వారిలో పూనమ్ సింగ్( 60), రేటా కుమారి (55)లు ఉన్నారు. మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానిక ఆషా ఆసుపత్రిలో చికిత్సను అందిస్తున్నారు. మృతుల పార్థీవదేహాలను పోస్ట్‌మార్ట్ నిమిత్తం వికారాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిచారు. అక్రమంగా కొనసాగుతున్న రీసార్ట్‌పై స్థానికులు మండిపడుతున్నారు. ఈ ఇల్లీగల్ రీసార్ట్ ఎంత మంది ప్రాణాలు తీసుకుంటుందని రీసార్ట్ నిర్వహకులపై కేసులు నమోదు చేసి రీసార్ట్‌ను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



అక్రమంగా కొనసాగుతున్న వెల్డర్‌నెస్ రీసార్ట్ ప్రధాన గేటు

## గాజీపూర్‌లో నూతనంగా నిర్మించిన చెన్న కేశవ దేవాలయం

పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 05): పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో గ్రామ ప్రజలు, ధాతల సహకారంతో నిర్మిస్తున్న చెన్న కేశవ దేవాలయం పనులు చురుకుగా సాగుతున్నాయి. త్వరలో నిర్మాణం పనులు పూర్తి అవుతాయని, ప్రారంభోత్సవం కూడ త్వరలో జరుగుతుందని గ్రామ ప్రజలు తెలియచేశారు.



గాజీపూర్‌లో నిర్మింస్తున్న చెన్న కేశవ దేవాలయం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను గుర్తించి

## నామినేటెడ్ పదవులు కేటాయించాలి

**కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు విఠల్ నాయక్**



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 05): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను గుర్తించి నామినేటెడ్, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలలో పదవులు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు విఠల్ నాయక్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణం కోసం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేసిన వారికి అధిష్టానం గుర్తించి వార్డు మెంబర్ నుండి రాష్ట్రస్థాయి, కార్పొరేటర్ వరకు పదవులు అందుతాయని చెప్పినట్లు గుర్తు చేశారు. పూటకో పార్టీ మారే నాయకులకు కాకుండా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను గుర్తించి రాబోయే ఎన్నికలలో గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు.

## ముమ్మురంగా వాహనాలను తనిఖీలు చేసిన తాండూరు రూరల్ పోలీస్‌లు

### తనిఖీల్లో పాల్గొన్న రూరల్ సీఐ నగేష్




తనిఖీలు చేస్తున్న రూరల్ సీఐ నాగేష్

**తాండూరు మేజర్ న్యూస్ :(జూలై 5)** తాండూరు రూరల్ పోలీస్‌లు శనివారం నాడు రూరల్ సర్కిల్ పరిధిలోని ప్రధాన చౌరస్తాలల్లో తనిఖీలు జోరుగా నిర్వహించారు. వికారాబాద్ జిల్లా ఎస్‌పి నారాయణ రెడ్డి, తాండూరు డిఎస్‌పి. బాల కృష్ణ రెడ్డి ఆదేశాల మేరకు తాండూరు రూరల్ సీఐ నగేష్ ఆధ్వర్యంలో తనిఖీ లు చేపట్టారు. ఈ తనిఖీల్లో రూరల్ సీఐ నాగేష్ పాల్గొన్నారు. తాండూరు నియోజకవర్గంలోని గౌతపూర్, పెద్దేముల్ మండలంలోని తట్టేపల్లి, పెద్దేముల్ క్రాస్ రోడ్డు దగ్గర తో పాటు వివిధ ప్రాంతాలల్లో తనిఖీ లు చేశారు. వచ్చి పోహే వివిధ వాహనాలను అపి తనిఖీ లు నిర్వహించి డ్యాకుమెంట్స్ చూసారు. పెద్దేముల్ క్రాస్ రోడ్ దగ్గర ఆర్టీసీ బస్ లను కూడా రూరల్ సీఐ తనిఖీ లు చేశారు. ఈ సందర్భంగా సీఐ నాగేష్ మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేసినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలను పాటించాలి అని సీఐ పేర్కొన్నారు ఈ తనిఖీ ల్లో పెద్దేముల్ ఎస్ ఐ ప్రశాంత్ వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూం ఇళ్లను వెంటనే అప్పగించాలి



- బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- నిరుపేదలపై ఎమ్మెల్యే మల్‌రెడ్డి మొండివైఖరి వీడాలి
- కాంగ్రెస్ నాయకులకు కట్టబెట్టేందుకు ఎమ్మెల్యే కుట్ర
- ఏడాది దాటినా పట్టాలివ్వకపోవడంలో ఆంతర్యమేమిటి?



మంచాల, మేజర్ న్యూస్ (జులై 05): గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంపిక చేసిన డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులకు వెంటనే పట్టాలిచ్చి ఇళ్లను అప్పగించాలని బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని లింగంపల్లి గేట్ వద్ద ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను శనివారం ఆయన సందర్శించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో లింగంపల్లి గేట్ వద్ద 96 ఇండ్లను నిర్మించి, గ్రామ సభలలో ప్రజలు, అధికారుల సమక్షంలో డ్రా పద్దతిలో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. అప్పటికే నిర్మాణం పూర్తయినా ఇండ్లకు మౌళిక వసతుల కోసం రూ. 30 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ఆ తర్వాత ఎన్నికల కోడ్ వచ్చిందన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది దాటినా లబ్ధిదారులకు పట్టాలివ్వలేదన్నారు. పట్టాలివ్వకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టబెట్టాలనే లక్ష్యంతో జాప్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలోపాలకులు రావడం పోవడం అనేది సహజమని, తాము అధికారంలో ఉన్నప్పుడు తన మన భేదం లేకుండా పనిచేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అవుతున్నా..డబుల్ బెడ్ రూం ఇళ్లలో నీటి వసతి, విద్యుత్ తదితర పనుల్లో ఎలాంటి పురోగతి లేదన్నారు. డబుల్ ఇండ్లు నిర్మించి ఏండ్లు గడుస్తున్నా, వాటిని లబ్ధిదారులకు అప్పగించకపోవడంతో అవి శిధిలావస్థకు చేరి, అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డాగా మారుతుండడంతో , పట్టించుకునే నాధుడే లేక లబ్ధిదారులు గృహప్రవేశాలు చేశారని అన్నారు. అమాయక పేదలను కేసుల పేరుతో భయబ్రాంతులకు గురిచేయవద్దని పోలీసులకు సూచించారు. పదివేను రోజుల్లో అన్ని పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని కోరారు. లేని యెడల లబ్ధిదారులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్ , మండల కార్యదర్శి బహదూర్, గ్రంధాలయ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య, మాజీ ఎంపీపీ నర్మద, మంకు ఇందిరా, నాయకులు దండేట్కర్ రవి, చిందం రఘుపతి, జంబుల కిషన్ రెడ్డి, నర్సింగ్ వెంకటేష్, వనపర్తి బద్రినాథ్ గుప్తా, విజయ్, ఎండీ జానీ పాష, మహేందర్ యాదవ్ , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 5) ః యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని అంతారం స్టేజ్ వద్ద నిర్వాహకులు పోస్టు ప్రవీణ్‌కుమార్, బండా సంతోష్‌గౌడ్ ఏర్పాటు చేసిన టేస్టీ ది కేఫ్‌ను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ కాళ్లపై నిలబడేలా వ్యాపారాలను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించి వారి మన్ననలు పొందాలన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్, మార్కెట్ డైరెక్టర్ ఘనాపురం నరేందర్, మాజీ ఎంపీటీసీ రాములు, గ్రామస్తులు అనంతయ్య, కృష్ణాగౌడ్, పోస్ట్ మాణిక్యం తదితరులు ఉన్నారు.

# కార్మికులే లక్ష్యంగా గంజాయి విక్రయాలు

- రు.3.5 లక్షల విలువైన గంజాయి పట్టివేత
- జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఉజ్వాల రెడ్డి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 05): కార్మికులే లక్ష్యంగా గుట్టుచప్పుడు కాకుండా గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోనికి తీసుకున్నట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ అధికారిని ఉజ్వల రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని ఆబ్కారి శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. వలస కార్మికులే లక్ష్యంగా గంజాయి విక్రయాలు సాగిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో నందిగామ మండలంలోని అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో చిన్న హోటల్, కిరాణా దుకాణంలో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారని తెలిపారు. బీహార్ రాష్ట్రానికి చెందిన పింటు అనే వ్యక్తి ఇతర రాష్ట్రాల నుండి గంజాయిని తీసుకువచ్చి పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు విక్రయించేవాడని తెలిసింద న్నారు. వారం రోజుల పాటు నిఘా ఏర్పాటు చేసి శనివారం ఉదయం గంజాయి విక్రయిస్తుండగా అతనిని అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుని వద్ద నుండి అమ్మడానికి సిద్దంగా ఉన్న 2 కిలోల 250 గ్రాముల ఎండు గంజాయి, 9కిలోల 13 గ్రాముల బరువుగల గంజాయి చాక్లెట్‌లను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుని వద్ద లబించిన గంజాయి విలువ సుమారుగా రు. 3. 5 లక్షల విలువ ఉంటుందన్నారు. నిందితుడిని పూర్తి స్థాయి విచారణ అనంతరం కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నందిగామా ఎక్సైజ్ ఎస్ఐ సునీత, షాద్‌నగర్ ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్, ఎక్సైజ్ పోలీసులు రవి, సుధీర్, వినోద్, రాజయ్య, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో బిఆర్ఎస్‌వి కమిటీ నియామకం



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 5)ః మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్‌వి కమిటిని మణికొండ మున్సిపల్‌లోని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముఖేష్, రాజేంద్రనగర్ అధ్యక్షులు గౌతమ్, మణికొండ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాళ కలిసి మణికొండ విద్యార్థి విభాగం అధ్యక్షునిగా వీరమళ్ల అజయ్‌కుమార్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా సంగం శశాంక్, ప్రధాన కార్యదర్శిగా గుట్టమీది సాయితేజ, ఉపాధ్యక్షునిగా డి. ఆదర్శ్, కార్యదర్శిగా కరుణాకర్, ఆర్గనైజింగ్ కార్యద ర్శిగా ధనరాజ్, కార్యవర్గ సభ్యులుగా శ్రీకర్, అరుణ్, అనిల్, గణేష్, సంతోష్, మనోజ్‌లకు నియామక పత్రాలను అందజేశారు.

# ఫ్యాషన్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్ (జులై 05): మహేశ్వరం నియోజ కవర్గంలోని మీర్ పేట్ మున్సి పల్ కార్పొరేషన్ జిల్లెలగూడ ఎస్ వై ఆర్ గార్డెన్ లో జరిగిన ఫ్యాషన్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ కార్యమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి హాజరై ఆమె ఫ్లై చీక్ ఫ్యాషన్ డిజైన్ ఎక్స్పో ఎగ్జిబిషన్ ను ప్రారం భించారు. కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి , భూపాల్ రెడ్డి , భూపేష్ గౌడ్, శ్రీను నాయక్, సునీత, బాలరాజ్ , బీరప్ప , రజాఖ్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యశాలకు ఫ్రిడ్జ్ అందజేత



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 05): కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి పశు వైద్యశాలకు శనివారం బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కానం ప్రేమ్‌కుమార్‌గౌడ్ ఫ్రిడ్జ అందజేశారు. పశువులకు ఇచ్చే మందుల నిల్వ కోసం డాక్టర్ రాజు కోరిక మేరకు ఫ్రిడ్జ్‌ను అందజేసినట్లు ప్రేమ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఫ్రిడ్జ్‌ను అందజేసిన ప్రేమ్‌కుమార్‌గౌడ్‌ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లయ్య, ధశరథ్, మహ్మద్, నరేష్, ఖాజాపాష, ఊరడి శ్రీనివాస్, మంద కుమార్, సత్యం, సాబేర్, అరవింద్, మాధవులు, శ్రీశైలం, ఆసిఫ్‌లు పాల్గొన్నారు.

# నేడు పెంపుకు కుక్కలకు రేబిస్ నిరోధక టీకాలు పంపిణీ

**– మాడ్గుల, ఇర్విన్ పశువైద్యాధికారి డాక్టర్ డాక్టర్ శేఖర్‌యాదవ్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 05): పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యం లో ప్రపంచ జూనోటిక్ దినో త్స వాన్ని పురస్కరించుకొని మాడ్గుల, ఇర్విన్ పశువైద్య కేంద్రాలలో ఆదివారం పెంపుడు కుక్కలకు యాంటి రేబిస్ టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయా పశువైద్య కేంద్రాల వైద్యా. దికారి డాక్టర్ శేఖర్‌యాదవ్ తెలి పారు. రేబిస్ వ్యాధి ప్రాణాంతక వైరల్ వ్యాధి అని ఈ వ్యాధి కుక్కకాటు వలన మనుషులు, పశువులకు సంక్రమించే ఆస్కారమున్నదని, దీనిని కేవలం టీకాలు వేయించడంతోనే నిలువరించవచ్చుని ఆయన పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల పెంపుడు కుక్కల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినీయోగం చేసుకోవాలని డాక్టర్ శేఖర్‌యాదవ్ కోరారు. ఈ మేరకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలు పంపిణి వివరాలను ఆయన శనివారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వెల్లడించారు.

# పెద్దేముల్ జడ్పిటిసి రేసులో

# హేమాహేమీలు

◆ బరిలో పెద్ద సంఖ్యలో ఆశావాహులు ◆ జెడ్పిటిసి కుర్చి దక్కించుకునేందుకు ఇప్పటి నుండే ప్రయత్నాలు
◆ గ్రామాల్లో జోరుగా ప్రచారాలు సేవా కార్యక్రమాలు ◆ రిజర్వేషన్లను బట్టి పోటీ చేసే యోచనంలో
పలువురు నేతలు ◆ అధికార పార్టీలో ఇప్పటినుండే నాయకుల మిలాకత్‌లు


ధారాసింగ్ పీసీసీ ప్రధాన కార్యదర్శి


రుద్రారం మైపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు


నారాయణరెడ్డి కోటపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్


చిట్టెపు రాఘవేందర్‌రెడ్డి యువ నాయకుడు


ఉప్పరి రమేష్‌కుమార్


లోంక నర్సిములు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు


ఉప్పరి మల్లేషం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు


ప్రభుకుమార్ వైఎస్సార్ మాజీ రాష్ట్ర నాయకుడు



జితేందర్‌రెడ్డి మాజీ తాండూరు ఏఎంసీ వైస్ చైర్మన్


రుక్మాపూర్ రమేష్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (జూన్ 05)ః మండల – జిల్లా పరిషత్ ఎన్నికలు ,పంచాయతి ఎన్నికల కంటే ముందుగానే ఉంటాయని మంత్రి వర్గంలోని కీలక నాయకులు వెల్లడించడంతో వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని పెద్దేముల్ మండలంలో రాజకీయాలు రోజు రోజుకు హట్ హట్‌గా మారుతున్నాయి. మూడు రోజుల క్రితం మండల కేంద్రాలల్లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంతోపాటు, ఈ నెల 4న హైద్రాబాద్‌లో జరిగిన ఏఐసీసీ అధ్యక్షుడి బహిరంగ సభతో గ్రామాల్లో రాజకీయం వెడేక్కుతుంది. అధికార పార్టీ నాయకులు ఇప్పటి నుండే గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేయడం ,గ్రామాల్లో ముఖ్య నాయకులను కలువడం, అభివృద్ది కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గోనడం మొదలు పెట్టారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు కూడ గట్టి పోటి ఇచ్చెందుకు సిద్దం అవుతున్నారు. కాగా రిజర్వేషన్‌లను బట్టీ పోటీ చేసే యోచనలో ఉన్నట్లు పలువురు నాయకులు చెబుతున్నారు. రిజర్వేషన్ ఏది వచ్చిన అధికార పార్టీ వారే జడ్పీటీసీ సీటును దక్కించుకోవడం ఖాయమని అంటుండగా ,ప్రతి పక్ష పార్టీ నాయకులు మాత్రం మండల – జడ్పీటీసీ ఎన్నికలతో పాటు పంచాయతి ఎన్నికలు ఎప్పుడు వచ్చిన తమ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హమీలతో పాటు ప్రజలకు మెరుగైన పథకాలు,ఇందిరమ్మ ఇండ్లు కల్పించడంతో పాటు జడ్పీటీసీ, ఎంపీపీ, గ్రామ పంచాయతీలల్లో పోటీ చేసే అభ్యర్థులు ఇప్పటి నుండే గ్రామాలల్లో నాయకులను, ఓటర్లు, మహిళ సంఘాల సభ్యులను కలువడం మొదలు పెడుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌తో పాటు పలు పార్టీల ముఖ్య నాయకులు జెడ్పి రిజర్వేషన్ కొరకు ఎదురు చుస్తున్నారు. జిల్లా పరిషత్ చైర్మెన్ పదవి అనుకూలంగా ఉంటే ఇక్కడి నుండే పోటీ చేయడానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ తో పాటు పలు పార్టీల నాయకులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలస్తుంది .వచ్చే ఎన్నికల్లో రిజర్వేషన్‌లలో మార్పు జరుగుతుందని కొంత మంది నాయకులు చెబుతుంటుంటే, మరి కొంత మంది నాయకులు పాత పద్దతితో ఎన్నికలు జరుగుతాయని అంటున్నారు. అంతేగాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో పై చెయ్యి సాధించేందుకు కాంగ్రెస్ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తమ పార్టీల నుండి గట్టి అభ్యర్థులను ఎన్నికల రంగంలోకి దింపేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఆర్థికంగా బలమైన నాయకులను రంగంలోకి దించేందుకు కాంగ్రెస్ పెద్దలు యోచిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌లు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కావడంతో ఏలాగైన జడ్పీ పీఠం దక్కించుకునేందుకు కాంగ్రెస్ ముఖ్య నాయకులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. తాండూరు నియోజక వర్గంలోని అన్ని జడ్పీటీసీ స్థానాలను గెలచుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి నాయకత్వంలో ముఖ్య నాయకులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

పెద్దేముల్ మండల నుండి జడ్పీటీసీ బరిలో పోటీ చేయడానికి మండల మాజీ జడ్పీటీసీ సభ్యుడు,కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రుద్రారం మహీపాల్‌రెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు.రమేష్, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మంబాపూర్ నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఏ– బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు, వైఎస్సార్ పార్టీ మాజీ నాయకుడు తట్టెపల్లి ప్రభుకుమార్, పెద్దేముల్ మండల సీనియర్ నాయకుడు చిట్టెపు ప్రకాష్ రెడ్డి తనయుడు చిట్టెపు రాఘవేందర్‌రెడ్డి, తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, తట్టెపల్లి పీఏసీఎస్ డైరక్టర్ యు.మల్లెశం, మాజీ ఎంపీపీ రుక్మాపూర్ రమేష్ కుమార్‌లకు మండలంలో మంచి గుర్తింపు ఉంది. ఆర్థికంగా బలంగా ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల విజయం కోసం గట్టి ప్రయత్నాలు చేశారు.

గతంలో పెద్దేముల్ జడ్పీటీసీగా పోటి చేసి అతి తక్కువ ఓట్లతో తేడాతో ఓడిపోయిన రుద్రారం మైపాల్‌రెడ్డి మళ్లీ ఈసారి బరిలో నిలువనున్నారు. ఆయనకు మండలంలో మంచి పలుకు బడి ఉంది. మండలంలో ఏ గ్రామానికి వెళ్లిన నాయకులను, యువకులను, ఓటర్లను ఆప్యాయంగా పలకరించే వ్యక్తిత్వం గల వ్యక్తి అని మంచి పేరు ఉంది. మండ లంలోనిరుపేదలకు ఏ ఆపద వచ్చిన అన్నింటికీ తాను ఉన్నానంటు అందరికీ పెద్ద మనస్సుతోమానవత్వంతో సేవ చేయడానికి ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటాడని ప్రజల్లో,యువతలో,గ్రామాల్లో మంచి గుర్తింపు ఉంది. ఆయన తండ్రి మాజీ డీసీసీబీ చైర్మన్ రుద్రారం లక్ష్మారెడ్డికి అటు రాష్ట్ర,జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లాలో మడమ తిప్పని నాయకునిగా మంచి పేరు ఉంది. కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడు. ఈ సారి ఆరు నైరైన జడ్పీటీసీ పీఠం దక్కించుకోవాలనే ప్రయత్నంలో ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రయత్నిస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్‌కు మండలంలోనే కాదు జిల్లాలో కూడ మంచి పేరు ఉంది. సామాన్య కార్యకర్త నుండి రాష్ట్ర నాయకుడి ఆయన అంచలంచెలుగా ఆయన ఎదిగారు. ధారాసింగ్ అంటే గుర్తు పట్టని కార్యకర్త,ఓటరు జిల్లాలో లేరు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా,పలు జిల్లాలకు ఇంచార్జిగా పనిచేస్తున్నాడు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు.రమేష్ కుమార్ కూడ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నేతగాఎదిగారు. బీజేపీలో కీలక నాయకుడిగా కొనసాగుతున్నారు. మంచి పలుకుబడి కూడా ఉంది. భారత ప్రధాని నరేంద్ర మోడి పాలనలో అవకాశం వస్తే జడ్పీపీఠం కూడ దక్కించుకోవాలని ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాడు. తట్టెపల్లి ప్రభు కుమార్ గతంలో వైఎస్సార్ పార్టీ నుండి రాష్ట్ర కీలక నాయకుడిగా పనిచేయడంతో పాటు తాండూరు నియోజవర్గంలోఅసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కూడ పోటి చేశారు. యువ నాయకుడు చిట్టెపు ప్రకాశ్ రెడ్డి తనయుడు చిట్టెపు రాఘవేందర్‌రెడ్డి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్ళి అక్కడే ఉన్నత చదువులు పూర్తి చేసి అక్కడే ఉన్నతమైన ఉద్యోగం చేసి చాలా కాలం తరువాత స్వగ్రామానికి వచ్చారు. మండ లంలో ఇప్పటికే పలు రకాల సేవా కార్యక్రమాలను నిర్వహించి యువతలో జనాల్లో మంచి పేరును తెచ్చుకొన్నారు. పెద్దేముల్ మండలంలోనే కాదు, జిల్లాలో కూడ ఆయనకు మంచి పేరు ఉంది. పేదవారికి ఎప్పటికప్పుడు తోచిన సహాయం అందచేస్తున్నారు. జితేందర్‌రెడ్డి (దోర) కూడా మండలంలో సీనియర్ నాయకుడు. మండలంలో మంచి పలుకుబడి ఉంది. ఓటు బ్యాంకు గల నాయకుడు. కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి కుటుంబం చిన్ని నాటి నుండి రాజకీయంలో ఉన్న కుటుంబం. గ్రామంలో మంచి పలుకు బడి ఉంది. స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి వద్ద మంచి పలుకుబడి ఉన్న నాయకుడు. ప్రస్తుతం పెద్దేముల్ మండలంలో చురుకైన నాయకుడిగా అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పని చేస్తున్నారు. ఆపదలో తన సహయం కోరి ఎవ్వరు వచ్చిన వారిని ఆదుకోవడంలోముందుంటూ అందరికీ నేను ఉన్నానంటూ సహాయ సహ కారాలను అందిస్తూ ప్రజల్లో మంచి పేరు ప్రతిష్టతలను సాధించారు, మాజీ మండల జెడ్పీటీసీ సభ్యురాలి భర్త అయినటు వంటి ఉప్పరి మల్లేషం కాంగ్రెస్ పార్టీలో మంచి నాయకుడు. కాంగ్రెస్ పార్టీలోక్రియాశీల నాయకునిగా మంచి పేరున్నా నాయకుడు. గ్రామాల్లో మంచి పట్టు ఉన్న సీనియర్ నాయకుడు.

ప్రస్తుతం తట్టెపల్లి పీఏసీఎస్ డైరక్టర్‌గా పని చేస్తున్నాడు. సేవా కార్యక్రమాల్లో పేద వారికి సేవ చేయడంలో ముందుంటాడు.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో చురుకైన నాయకుడిగ పనిచేస్తున్నాడు. తాండూరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు గతంలో ఓ సామాన్య కార్యకర్త. నేడు నియోజక వర్గంలో చురుకైన నాయకుడిగా పని చేస్తున్నాడు. తాండూరు నియోజక వర్గంలోని పెద్దేముల్, బషీరాబాద్, యాలాల, తాండూరు మండలాలల్లో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిభిరాలు పెట్టి వందల మంది నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్‌లు చేయించి నిరుపేదలకు కంటి చూపును ప్రసాదించి ఆదుకొన్నాడు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి నాయకత్వంలో చురుకుగా పనిచేస్తున్నాడు. మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలి భర్త అయిన రుక్మాపూర్ రమేష్‌కుమార్ బీఆర్ఎస్ పార్టీలో కీలక నాయకుడు. మండలంలో మంచి పలుకు బడి ఉంది. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎదిగాడు. ఈయన కూడా ఎంతోమంది నిరుపేద లకు సాయాన్ని అందించి ఆదుకొన్న నాయకుడు. అంతేకాకుండా జెడ్పీటీసీ రిజర్వేష్లను బట్టి ఎన్నికల బరిలో మరి కొంతమంది నాయకులు బరిలో ఉండనున్నారు. ఏది ఏమైనా దాదాపు 10 సంవత్సరాల తరువాత అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ అన్ని ఎన్నిక ల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని వ్యుహంతోముందుకు సాగుతున్నదని చెప్పవచ్చు.

# విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడంలో ఉపాధ్యాయుల కృషి వెలకట్టలేనిది

- పిఎం శ్రీ ట్రిబుల్ ఐటి బాసరకు ఇర్విన్ జడ్పిహెచ్ఎస్‌కు చెందిన 8మంది విద్యార్థుల ఎంపిక
- ఎంపికైన విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించి అభినందించిన యూత్ కాంగ్రెస్ అసెంబ్లి అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్




మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 05):విద్యార్థినీ, విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీయడంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల కృషి వెలకట్టలేనిదని యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ అన్నారు. చిన్నతనం నుండే క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం చేస్తున్న చిన్నారి బాలబాలికల్లో చదువుపట్ల ఏకాగ్రత కల్పించి వారంతా ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులంతా విద్యార్థులకు దైవంతో సమానమని ఆయన కొనియాడారు. మాడ్గుల మండలం ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8మంది పదవతరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించి రాష్ట్రంలో పేరుగాంచిన ట్రిబుల్ ఐటి బాసర టెక్నాలాజికల్ యూనివర్సిటిలో సీటు దక్కించుకున్నారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లండం పర్వతాలు ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలిసి యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ హాజరై బాసర ట్రిబుల్ ఐటి సీటు దక్కించుకున్న విద్యార్థులు రాజమౌని అశ్విని, మారం సౌమ్యశ్రీ, పాలకూర్ల స్పందన, సామల రమ్యశ్రీ, మహ్మద్ జునేద్, ఆకుతోట స్నేహిత్, ఆకుతోట ప్రోహిత్, కేశమోని వైష్ణవిలను శాలువాలతో సత్కరించి అభినందించారు. అదేవిధంగా చిన్నారి విద్యార్థులు ఉత్తమంగా ఎదిగేందుకు కృషిచేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వతాలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు నందన, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి బాలునాయక్, శ్రీలక్ష్మి, మహేష్‌కుమార్, సునిత, విఘ్నేశ్వర్, మల్లేష్‌లను దళపతిగౌడ్ శాలువాలతో సత్కరించి ప్రశంసించారు. ఈ సందర్భంగా దళపతిగౌడ్ మాట్లాడుతూ తమ గ్రామంలోని పాఠశాలకు చెందిన 8మంది విద్యార్థినీ, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులై ట్రిబుల్ ఐటి బాసరలో సీటు దక్కించుకొని ఇర్విన్ గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తేవడం హర్షణీయమని, విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులందరికి గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వతాలు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా నుండి బాసర ట్రిబుల్ ఐటి, మహబూబ్‌నగర్ క్యాంపస్‌లకు మొత్తం 59 మంది విద్యార్థులు ఎంపిక కాగా వారిలో ఇర్విన్ జడ్పిహెచ్ఎస్‌కు చెందిన 8 మంది విద్యార్థులు ఎంపిక కావడం సంతోషంగా వుందని, ఇంకో ఇద్దరు విద్యార్థులు అర్హత కలిగినప్పటికి వారు దరకాస్తు చేసుకోలేదని తెలిపారు. రాబోవు రోజుల్లో మరింత పట్టుదలతో విద్యాబోధన చేసి తమ పాఠశాల కీర్తిని రాష్ట్ర నలుమూలల వ్యాప్తి చెందేందుకు ఉపాధ్యాయులంతా శాయశక్తులా కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు స్థానిక నాయకులు కొప్పు శ్రీను, బావండ్లపల్లి కోటేష్, సయ్యద్ జాఫర్, ఎర్కలి శివగౌడ్, గ్రామీణ వైద్యులు శ్రీశైలం, బిజెపి నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామికి సతీవియోగం

## –భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న సబితారెడ్డి, మహేందర్‌రెడ్డి,కాలె యాదయ్య





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 5) : డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి సతీమణి, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ పడాల యాదమ్మ ఆనారోగ్యంతో శుక్రవారం రాత్రి స్వర్గస్తులయ్యారు. శనివారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమోళ్ల ఆంజనేయులు, పలువురు ప్రజాప్రతినిధులు యాదమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మధ్యాహ్నం ముడిమ్యాల గ్రామంలో అంత్యక్రియలు జరిగాయి. ఈ అంత్యక్రియల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

## మండల అధ్యక్షులుగా రాచమల్ల ప్రవీణ్ ఏకగ్రీవ ఎన్నిక



మంచాల, మేజర్ న్యూస్ (జులై 05) : మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా మాజీ అధ్యక్షులు తాడేపల్లి వెంకటేశం గుప్తా ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా రాచమల్ల ప్రవీణ్ ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం జిల్లా కోశాధికారి వనపర్తి బద్రినాథ్ గుప్తా, నాయకులు హనుమంతు, బిలకంటి బాలాజీ, చంద్రమౌళి, సాతెల్లి శ్రీను, కండె మల్లేష్, విడియాల వెంకన్న ఆర్యవైశ్య సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నాదర్గుల్ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష




బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 05): మహేశ్వరం నియోజకవర్గ నాదర్గుల్ గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల గురించి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం (రివ్యూ మీటింగ్) ఏర్పాటు చేశారు. నాదర్గుల్ మెయిన్ రోడ్డు గురించి విద్యుత్ లైన్ షిఫ్ట్ చేయడం నాదర్గుల్ గవర్నమెంట్ స్కూల్లో వర్షం నీరు లోపలికి రాకుండా వెంటనే మట్టి పోయాలని అధికారులకు కమిషనర్ నీ ఆదేశించారు. ఈనెల 20వ తేదీ వరకు నాదర్గుల్ మెయిన్ రోడ్డు కు సంబంధించిన సీసీ రోడ్ల పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కరెంటుకు సంబంధించిన పనులు శనివారం లైన్స్ షిఫ్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంకంగారి కుమార్ గౌడ్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీసీ సెల్ ప్రెసిడెంట్ కోటగిరి జంగయ్య, 27వ డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ యాదవ్, తెలంగాణ ఉద్యమకారులు రామోజీ నరేష్ చారి, అంకంగారి శశి పాల్ గౌడ్, బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు దండు కొమరయ్య యాదవ్, నెమలి వెంకటేష్ యాదవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయండి

## మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్లు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 05):బోనాల పండుగ నేపథ్యంలో శ్రీరామ కాలనీలో పోచమ్మ, దుర్గమ్మ ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జల్ పల్లి మాజీ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ఈ మేరకు శనివారం మాజీ కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, ప్రశాంతి శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ చేనేత విభాగం అధ్యక్షులు మస్న రవికుమార్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకట్రామ్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈనెల 13న శ్రీరామ కాలనీలో బోనాల పండుగ నిర్వహిస్తున్నామని, బోనాల సందర్భంగా కాలనీలో ఉన్న పోచమ్మ, దుర్గమ్మ అమ్మవార్ల ఆలయ సమీపంలో లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆలయం వద్ద భక్తుల కోసం మంచినీటి సౌకర్యం కల్పించేలా కృషి చేయాలన్నారు. వీటితోపాటు ఆలయ పరిసర ప్రాంతాలలో చెత్త నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా సిబ్బందిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కాలనీలోని విధులలో స్ట్రీట్ లైట్లు వెలిగేలా చూడాలని, ఎక్కడన్నా డ్రైనేజీ సమస్య ఉంటే వాటిని పరిష్కరించాలని కోరారు. గుంతలుగా ఉన్న ప్రాంతాలలో మొరం మట్టి వేయించి రోడ్లను శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకొని, శ్రీరామ కాలనీ ప్రజలు బోనాల పండుగను ప్రశాంతంగా జరుపుకునేలా కృషి చేయాలని కౌన్సిలర్లు కమిషనర్ ను కోరారు.

# జడ్పీహెచ్ఎస్ శంషాబాద్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 05) : శంషాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1983-1984 విద్యా సంవత్సరం పదవ తరగతి సంబంధించిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శంషాబాద్ నర్కూడ జేజే ఫాంహౌజ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గతంలో పాఠశాలలో చదువుతున్న రోజులు గుర్తుకు చేసుకుని ఆనందోత్సాహంలో తేలియాడుతూ... ఒకరికొకరి యోగక్షేమం అడిగి తెలుసుకుని గడిచిన కాలం తిరిగి నెమరేసుంటు ఆనంద సంభరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆటపాట పాడుతూ ఆనందంతో ఈరోజు సాయంత్రం వరకునిర్వహిస్తు... చిననాటి మిత్రులతో గత స్మృతులు గుర్తుకు తెచ్చుకుని హాయిగా ఆనందించారు. ప్రతీ సంవత్సరం అందరం తప్పకుండా కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుందామని అన్నారు.

# మొహర్రం పీర్ల పండుగకు బందోబస్తు కల్పించాలి




మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై 5): 5.6. తేదీలలో జరిగే మొహరం పీర్ల పండుగ ఉత్సవాలకు మహేశ్వరం మండలంలోని అమీర్‌పేట్, గొల్లూరు, నాగారం,నందిపల్లి,మన్సాన్ పల్లి,పెండ్యాల్, కల్వకోల్,దుబ్బచర్ల,సుబాన్ పూర్,పోరండ్ల ,గట్టుపల్లి గ్రామాలలో రాత్రి పీర్ల ఊరేగింపు ఉంటుంది. ఆదివారం రోజున సాయంత్రం పీర్ల పండుగ ఉంటుంది వక్ఫ్ బోర్డు జిల్లా మాజీ చైర్మన్ ఎంఏ సమీర్ శని వారం మహేశ్వరం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్ వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందిచారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, మొహర్రం పీర్ల పండుగ ఉత్సవ కమిటీ మండల అధ్యక్షులు మొహమ్మద్ జలాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకార్ ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్క్రీనింగ్ క్యాంపులు

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె. లలితా దేవి



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్‌న్యూస్ (జులై 05):

ఆకార్ ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వికారాబాద్, పూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పిల్లలలో మరియు పెద్దవాళ్లలో పుట్టుకతో వచ్చే లోపాలు మరియు ప్రమాదవశాత్తు ఏర్పడిన అంగవైకల్యం లోపాలను సరిదిద్దడం కోసం స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి గారు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపులలో పుట్టుకతో వచ్చే లోపాలైన గ్రహణం మొర్రి, అంగిలిలో లోపాలు, నాలుక అత్తుకొని ఉండడం, చెవులు అసలు లేకపోవడం గాని లేదా పూర్తిగా అభివృద్ధి చెందని చెవులు కానీ, కాళ్ళు లేదా చేతి వేళ్ళు అతుక్కుపోయి ఉండడం కానీ లేదా సరిగా అభివృద్ధి చెందకపోవడం గాని, కన్ను బొమ్మలు సరిగా అభివృద్ధి చెందకపోవడం, దవడ కండరాలు సరిగా అభివృద్ధి చెందకపోవడం, ప్రమాదాలు మరియు జంతువుల కాటు వలన ఏర్పడిన లోపాలు వంటి అనేక లోపాలను శస్త్ర చికిత్స ద్వారా సరిదిద్ద వచ్చని తెలిపారు. ఈ శస్త్ర చికిత్సలు ఆకార్ ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా చేయ బడుతాయి. గ్రామాలలో ఎవరైనా పుట్టుకతో వచ్చే లోపాలు లేదా ప్రమాదాల వల్ల అంగవైకల్యాలు ఏర్పడ్డ వారిని ఆశ లేదా అంగన్వాడి కార్యకర్తలు క్షేత్రస్థాయి సిబ్బంది గుర్తించి ఈ క్యాంపునకు తరలిస్తారు. క్యాంపులో స్క్రీనింగ్ అనంతరం శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి హైదరాబాదులోని ఆసుపత్రిలో పూర్తి ఉచితంగా శస్త్ర చికిత్స చేయబడుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ కుటుంబము లేదా మీ గ్రామంలో ఎవరైనా పుట్టుకతో వచ్చిన లోపాలతో గాని లేదా ప్రమాదవశాత్తు ఏర్పడిన లోపాలను గాని సరిదిద్దడం కోసం ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అంగవైకల్యం నుంచి విముక్తి పొందవచ్చని తెలిపారు.

# ఆనంద్‌గారు రాజకీయ అవగహాన లేకుండా మాట్లాడవద్దు

**● మర్పల్లి మండల కాంగ్రెస్ నాయకుల ధ్వజం. ● ప్యారాచూట్ రాకీయం పనికిరాదు. ● విమర్శలు మానుకో...**



మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై05)వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌గారు రాజకీయఅవగహాన లేకుండా ఇష్టం వచ్చి నట్లు మాట్లాడం సబబుకాదనీ ప్యారాచూట్ రాజకీయం చేసే నీకు కార్యకర్తలు, రాజ్యాంగం ఏమీ తెలుసనీస్పీకర్, ప్రసాద్‌కుమార్‌పై లేని పోనీ నిందలు వేయడం మానుకోవాలనీమర్పల్లి మండల కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు.మర్పల్లి మార్కేట యార్డులో శనివారం విలేఖర్ల సమావేశాన్ని పార్టీ అధ్యక్షడుటి.సురేశ్‌యాదవ్ ఆద్వర్యంలో శనివారం నాడు నిర్వహించారు. ఈసందర్భంగా ఎం.రామేశ్వర్,ఎం.సురేశ్,దివాకర్,శ్రీనివాస్,రతన్‌లు మాట్లాడుతూ స్పీకర్ రాజ్యాంగబద్దంగా అన్ని పార్టీలకు న్యాయంగానే అసెంబ్లీ లో న్యాయంగానే వ్యవరిస్తాడనీకాననియేజకవర్గాభి వృద్ధికి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి,కార్యకర్తల సమన్వయ కృషికి ఓ ఎమ్మెల్యే గానే వ్యవరిస్తాడనీ,ఏ పార్టీలను ఎవ్వరిని వ్యక్తిగతంగా ప్రసాద్‌కుమార్‌విమర్శలు చెయ్యడనీ మీలాగా చెసేది ఒకటి చెప్పేది ఒక్కటి కాదనీ వారు తెలిపారు. పదవి పోయిన ఆనంద్‌మతి స్థమితం లేకుండా ఏవేవో మాట్లాడుతున్నాడనీ వారువిమర్శిం చారు. దళితుల అభివృద్ధి ఏనాడో మీనాయకుడు, మీపార్టీ మర్చిందనీ వారుపేర్కోన్నారు ఉద్యమం చేసింది మేము అధికారం పొందింది నీవు కాదా అని వారు అన్నారు.జెండా మోయలేదు. కార్యకర్తగ పనిచెయ్య లేదు ప్యారాచూట్ రాజకీయం చెసిపదవిని పొందావనీ వారు విమర్శించారు. మానాయకదు ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం కోసం కృషి చేస్తూ సౌమ్యుడనీ వారు అన్నారు.రొడ్డు డివైడింగ్ చేయడం వలన మండల కేంధ్రం అభివృద్ధి చెందుతుందనీ అభివృద్ధి కి అడ్డు కాదంటూ షాపులు నష్ట పోతున్న వారిని రెచ్చకొట్టడం ఎంతవరకు సమంజసమనీ వారు పేర్కోన్నారు.మా ప్రసాద్ కుమార్‌గారు నష్ట పోయిన వారకి ఎలా ఆదుకొవాలో ముందు గానేప్రనాళిక సిద్ధం చేశారనీ ఇందు నష్ట పొయిన వారికి ప్రసాద్‌కుమార్ ఆద్వర్యంలోన్యాయం చెయ్యడానికి మేము ముందుంటామనీ ఎవ్వరు అధైర్య పడవద్దనీ ఎదుటివారు రాబోయే లోకల్ బాడి ఎన్నికల కోసం వేసే గాలం అని అందరికి తెలుసనీ వారు అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ న్యాకులు జి.రాములుయాదవ్,మార్కేట్ కమిటి వైస్‌చేర్మన్ జి మల్లేశ్‌యాదవ్,ఉప్పరి నాగెశ్, అబ్రహాం, వినొద్‌శర్మ ఎం కృష్ణారెడ్డి, అశోక్‌రెడ్డి, వవిధ గ్రామాల నాయకులు,పట్నం అశోక్ తదితరులు పాల్గోన్నారు.

# నేడు ప్రపంచ జూనోసిస్ దినోత్సవం....

**● ఇతర జీవుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం**

**● వికారాబాద్ ఏరియా ఆస్పత్రి వెటర్నరీ ఏడి పూర్ణ చందర్ రావు**



**వికారాబాద్,మేజర్ న్యూస్ (జూలై 05):** పశువులు, కుక్కలు, పిల్లులు, పక్షులు నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల గురించి తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం జూలై 6వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా జూనోసిస్ డే జరుపుకొంటారు. లూయీ ప్యాశ్చర్ అనే ఫ్రాన్స్ కు చెందిన శాస్త్రజ్ఞుడు మానవ జాతికి ఎన్నో ఉత్తమ సేవలు అందించారు. ఆయన మొదటిసారిగా 1885 సంవత్సరం జులై 6 తారీఖున తాను కనిపెట్టిన యాంటీ రేబిస్ టీకా మందును పిచ్చి కుక్క కరిచిన ఒక బాలుడికి ఇచ్చి ఆ బాలుని ప్రాణాంతకమైన రేబిస్ వ్యాధి నుంచి కాపాడారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం జూలై 6వ తేదీన ప్రపంచ జూనోసిస్ డేగా నిర్వహిస్తున్నారు.

**పశుపక్షాదుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులు**

పశుపక్షాదుల నుంచి మనుషులకు వివిధ వ్యాధులు సోకుతాయి. ఆవులు, గేదెల నుంచి బ్రోసెల్లో సిస్, ఆంత్రాక్స్, రేబిస్, లిఫ్తో స్పైరోసిస్, విబ్రియోసిస్ సోకుతాయి. కుక్కల నుంచి రేబిస్ ,క్షయ, రింగ్వర్మ్, బద్దె పురుగులు, అమీబియాస్ సోకుతుంది. పిల్లుల నుంచి రేబిస్, ఆంత్రాక్స్, ప్లేగు, క్యూ జరం వస్తుంది. పక్షుల నుంచి బర్డ్ ఫ్లూ, ఇన్ఫ్లో యెంజా, జపనీస్ టీబి, క్లామిడియా, కొక్కెర తదితర వ్యాధులు సోకుతాయి. పందుల నుంచి మెదడు వాపు వ్యాధి, తులరిమియా, కొలై సోకుతుంది. గుర్రాల నుంచి గ్రైండర్స్, ఇన్ఫు ఎంజా వ్యాధులు వస్తాయి. వీటన్నిటిలో ముఖ్యంగా అన్ని ప్రాణాంతకమైనవి కాకున్నా రేబిస్, అంత్రాక్స్, బ్రూస్ ఎల్లోసిస్ మాత్రం ప్రాణాంతకమైనవి. వీటిలో రేబిస్ వ్యాధి అన్నింటి కన్నా ఎక్కువ భయంకరమైందని చెప్పవచ్చు. రేబీస్ వ్యాధి కుక్కలు కరిచినప్పుడు మనుషులకు సంక్రమిస్తుంది. ఈ వ్యాధులు కుక్కలకు సోకకుండా క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని సంవర్ధక శాఖ అధికారులు సూచిస్తున్నారు. అలాగే పందుల నుంచి మనుషులకు సంక్రమించే మెదడు వాపు వ్యాధి, చిన్నపిల్లల్లో ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తే మరణాల శాతం అధికంగా ఉంటుంది. బ్రుసేలోసిస్, ఆంత్రాక్స్ వంటి వ్యాధులు కూడా ఎంతో ప్రమాదకరం.

**నేడు ఉచిత వ్యాక్సినేషన్ శిబిరం**

ఈ వ్యాధుల గురించి ప్రజలలో అవగాహన కల్పించేందుకు జూనోసిస్ డే ని పశుసంవర్ధక శాఖ నిర్వహిస్తుంది. ఈ జూనొసిస్ డే ని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పశువుల ఏరియా ఆసుపత్రిలో ఈ నెల 6వ తేదీ ఉదయం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ పూర్ణ చందర్ రావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా కుక్కలకు ఉచితంగా వ్యాక్సిన్ వేస్తామన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ పాల్గొంటారని తెలిపారు.

### పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి

# మంత్రి పదవి ఇవ్వాలి

**● పార్టీ అధికారంలోకి రావడానికి టీ.ఆర్.ఆర్ జిల్లా అధ్యక్షునిగా ఎంతో కృషి ● నాయకులు యాదగిరి గౌడ్**



**పూడూర్ మేజర్ న్యూస్ (జూలై 05):** పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని యువ నాయకులు యాదగిరి గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి సంక్షేమమే విజన్ గా పనిచేసే నాయకుడికి మంత్రి పదవి కట్ట పెట్టాలన్నారు. 2014 నుండి నేటి వరకు రెండుసార్లు ఎమ్మెల్యేగా,జిల్లా అధ్యక్షులుగా పని చేశారని గుర్తు చేశారు. వికారాబాద్ జిల్లా నుండి అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యపరిచి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు.పార్టీ బలోపేతానికి అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన వారికి మంత్రి పదవులు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ఈ ప్రాంత అభివృద్ధిలో భాగంగా తాగునీరు సాగునీరు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆయన చొరవతోనే ఇంటింటికి అందుతున్నాయని అన్నారు.

ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని టెక్నాలజీతో పోటీ పడాలని నేవీ రాడర్ స్టేషన్ తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తోని సాధ్యమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు 6 గ్యారంటీలు ఇంటింటికి అందుతున్నాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో ఎమ్మెల్యే టిఆర్ఆర్ కు మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరారు.

# గ్రామాలలో ఓటర్ల వివరాలను పరిశీలించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 05):** బూత్ లెవెల్ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి, ఓటర్ల వివరాలను పరిశీలించాలని, మార్పులు చేర్పులపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. శనివారం దారూర్ మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ నందు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ అధికారులకు,సూపర్ వైజర్లకు జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్. మాట్లాడుతూ... ఫారం 6,7,8 నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటు హక్కు నమోదుచేసుకునేలా అవగాహనా కలిపించాలన్నారు. ఓటర్ జాబితాలో అవసరమైనచో పాత ఫోటోలు తొలగించి, ఓటర్ల కు సంబంధించిన నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు. పేర్లలో తప్పులను సవరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి జాబితాను సవరించాలన్నారు. ఫారం 6 ద్వారా కొత్త ఓటర్లు నమోదు చేయాలని,కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదు అయ్యేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. మరణించిన వారి పేర్లను తొలగించేందుకు నిబంధనలు పాటించి ఫారం 7 ద్వారా తొలగించాలని, మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని తెలిపారు. చేర్పులు, పేరు మార్పుల కొరకు ఫారం 8 వినియోగించాల న్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ సాజిదా బేగం, ఎంపీడీవో నర్సింలు, ఎలక్షన్ డిటి అనిత బూత్ లెవెల్ అధికారులు, పాల్గొన్నారు.



# బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారాలను వేయకూడదని అవగాహన ర్యాలీని నిర్వహించిన లిబ్డమ్ విల్లాస్ వాసులు



**గండిపేట్ మేజర్ న్యూస్ ( జులై 05)** బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారాలను వేయకూడదని అవగాహన ర్యాలీని శనివారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లిబ్డమ్ విల్లాస్ వాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిబ్డమ్ విల్లాస్ అధ్యక్షుడు తూర్పు మాధవరెడ్డి తోపాటు సూర్య దినపత్రిక డైరెక్టర్ రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిదని వ్యాఖ్యానించారు. కొంత మంది దురుద్దేశంతో తమ ఇంటిలోని చెత్తను రోడ్లపై వేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. రోడ్లపై మరియు బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదరాలు వేయడం మానుకోవాలని హితవు పలికారు. లేనియెడల అలాంటి వారిని గుర్తించి మున్సిపల్ అధికారులతో జరిమానాలు వేయిస్తామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారాలు వేయడం వలన ఆ ప్రాంతం లో దుర్వాసనతో పాటు దోమలు విజృంభిస్తున్నాయని అన్నారు. దోమ కాటు వలన డెంగ్యూ మలేరియా వ్యాధుల బారిన స్థానికులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనుండి అయిన బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారాలను వేయడం మానుకోవాలని సూచించారు.

**అనంతరం సూర్య దినపత్రిక డైరెక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ...**




బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గేటెడ్ కమ్యూనిటీ వాసులు తమ పరిధిలోని కొన్ని ప్రాంతాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేసుకుంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని సూచించారు. దీంతోపాటు మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంచాలని కోరారు. దీనివలన ఆ ప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఈ. జి.ఈ యాదయ్య, శానిటేషన్ అధికారి వెంకట్ రెడ్డి, పిరం చెరువు మాజీ వార్డ్ సభ్యులు అమీన్, ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు పీసరి వినయ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్, లిబ్డమ్ విల్లాస్ , సాయి బాలాజీ నగర్ కాలనీ , యాదయ్య నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## –మున్సిపల్ కమిషనర్ వెంకటేశం



దామరిగిద్దలో పర్యటిస్తున్న కమిషనర్

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 5) :**
ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశం అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరిగిద్ద వార్డులో శనివారం పర్యటించి తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. తడి,పొడి చెత్త వేరువేరుగా చేసి మున్సిపాలిటీ వాహనంలో వేయాలని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. ఈకార్యక్రమం లో మున్సిపల్ అధికారులు రాఘవేందర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక మొహర్రం



కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 5): మతసామరస్యానికి ప్రతీక మొహర్రం అని కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు తాజా, మాజీ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్ అన్నారు. శనివారం కొడంగల్ పట్టణంలోని షాబజారు పీర్ల మసీదులో హాల్‌సాబ్, ఖాసీమ్ దులా, అలీ అబ్బాస్ పీర్లను మాజీ సర్పంచ్ రమేశ్‌బాబు, రఫీక్, శివారెడ్డి, మొగులప్ప, సతీశ్ తదితరులతో కలసి దర్శించుకున్నారు. పూలు, దట్టీ సమర్పించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

# నకిలీ వైద్యం ప్రజారోగ్యానికి ముప్పు: వైస్ చైర్మన్ డా. శ్రీనివాస్

- తెలంగాణ వైద్య మండలి తనిఖీలు
- ఎనిమిది మందిపై కేసులు నమోదు




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 5):**
అర్హతలేని వ్యక్తులు ఆధునిక వైద్య విధానాల్లో పాలుపంచుకుంటూ ప్రజారోగ్యాన్ని ముప్పుకు గురిచేస్తున్నారన్న ఆరోపణలపై తెలంగాణ వైద్య మండలి కఠినంగా స్పందించింది. శనివారం బౌరంపేట్, దుండిగల్, సూరారం పరిసరాల్లో వైద్య మండలి వైస్ చైర్మన్ డా. జి. శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యుడు డా. కే.యు.ఎన్. విష్ణు నేతృత్వంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీల్లో మొత్తం (8)ఎనిమిది మంది అర్హతలేని వ్యక్తులు అల్లోపతి వైద్యం చేస్తూ అధిక మోతాదుల్లో క్రిమినాశకాలు (యాంటీబయాటిక్స్), స్టెరాయిడ్లు, నొప్పినివారణ మాత్రలు, శరీర ద్రవాలు (ఐవీ ఫ్లూయిడ్లు) వంటివి వినియోగిస్తున్నట్లు గుర్తించారు. వీరి ఆచరణ ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రమైన ముప్పుకు గురిచేస్తోందని అధికారులు పేర్కొన్నారు.

తనిఖీల్లో పట్టుబడిన నకిలీ వైద్య కేంద్రాలు:

బౌరంపేట్‌లోని ఆరెంజ్ క్లినిక్ – ఎస్కె. నాగులమీరాబీ
గండిమైసమ్మలో బీఎల్ఆర్ క్లినిక్ – డా. పి. సూర్యలత (బిఎఎమ్మెస్)బీ
సూరారం ప్రాంతంలోని నాని మినీ హాస్పిటల్ – కె. వెంకటేశ్ (బీ.ఎస్సీ)బీ
శ్రీ సాయి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, దుండిగల్ – వై. సూర్యనారాయణబీ
శ్రీ శ్రీనివాస ఫస్ట్ ఎయిడ్ సెంటర్, దుండిగల్ – శివ శంకర్‌బీ
బాలాజీ క్లినిక్ – చింతల విట్టల్‌బీ
నందీశ్వర్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ – శంకర్ గౌడ్‌బీ
మస్తాన్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ – ఎస్కె. మస్తాన్.

వీరిలో కొందరు వైద్య డిగ్రీలు లేకుండానే అత్యాధునిక మందులు వాడుతూ అల్లోపతి వైద్యం చేస్తూ ఉండగా, ఆయుర్వేదిక్ మరియు బీ.ఎస్సీ అర్హతలు కలిగిన వారు కూడా మానవ శరీరానికి తీవ్రమైన ప్రభావం కలిగించే మందులతో చికిత్సలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ నకిలీ వైద్యులపై జాతీయ వైద్య మండలి చట్టం సెక్షన్లు 34, 54, తెలంగాణ రాష్ట్ర వైద్య ప్రాక్టీషనర్స్ నియంత్రణ చట్టం సెక్షన్ 22, మరియు భారతీయ న్యాయసంహిత సెక్షన్లు 318, 319 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.




“అర్హతలేని వ్యక్తులచేత ఆధునిక వైద్యం జరగడం ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు. వీరచేత వినియోగిస్తున్న హైఎండ్ మందులు ప్రజల ఆరోగ్యాన్ని దిగజార్చే ప్రమాదం ఉంది. అలాంటి వైద్యం కారణంగా బాధితులు ఆరోగ్యపరంగా దెబ్బతిని, ఆర్థికంగా కూడా భారమైపోతున్నారు. నకిలీ వైద్యులపై సమాచారం ఉన్నవారు వెంటనే మాకు తెలియజేయాలి. ఈ పోరాటంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం,” అని వైద్య మండలి వైస్ చైర్మన్ డా. జి. శ్రీనివాస్ తెలిపారు.

ఈ మేరకు ప్రజల చైతన్యంతో వచ్చిన సమాచారం మేరకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.

నకిలీ వైద్యుల సమాచారం ఇవ్వడానికి వాట్సాప్ నంబరు 91543 82727 ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# కేశంపేట మండల ప్రత్యేకాధికారిగా వెంకటనారాయణ

**కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 05):**
కేశంపేట మండల ప్రత్యేకాధికారిగా వెంకట నారాయణ (మోప్మా పిడి) భాధ్యతలు స్వీకరించారు. భాధ్యతల స్వీకరణ అనంతరం మండల పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బందిని పరిచయం చేసుకున్నారు. అనంతరం చౌలపల్లిలోని వన నర్సరిని పరిశీలించారు. గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి బిల్లులు అందుతున్న విషయంపై లబ్దిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ కిష్టయ్య, ఏపిఓ అజీజ్, పంచాయితీ కార్యదర్శి వెంకటేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గూడ వీరేష్‌లు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
ఈ క్రింది ప్రదేశములలో వార్తలు సేకరించుటకు విలేకరులు కావలెను.
వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.
కావలసిన సెంటర్లు
మేడ్చల్ మండలం, మేడ్చల్ మున్సిపాలిటీ, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నెంబర్
9652717123, 9948093110
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# మైసమ్మగూడలో వనిత హాస్టల్ ప్రారంభం

## హాస్టల్ ప్రారంభోత్సవానికి ఈటల, మల్లారెడ్డి, టీ.జీ. వెంకటేష్ హాజరు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జూలై 5):**
మేడ్చల్ జిల్లా మైసమ్మగూడలో నూతనంగా నిర్మించిన టీ.జీ. లక్ష్మీ వెంకటేష్ వనిత హాస్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి టీ.జీ. వెంకటేష్, మేడ్చల్ శాసనసభ సభ్యుడు చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ, "ఒక్కొక యువతికి విద్య, ఉద్యోగ అవకాశాల దిశగా మద్దతుగా నిలిచే వసతి సదుపాయాలు అత్యంత అవసరం. ఈ వనిత హాస్టల్ నిర్మాణం మహిళా విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది," అని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ, "ఇది కేవలం ఓ హాస్టల్ కాదు, మహిళా శక్తీకరణ వైపు ఓ నిలకడైన అడుగు. ప్రభుత్వంతో పాటు వ్యక్తిగత స్థాయిలో ఇలాంటి శ్రేయస్సు కార్యక్రమాలు మరింత ప్రోత్సహించాలి," అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్,బీఆరెస్ సీనియర్ నాయకుడు మద్దుల శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, కౌన్సిల్ సభ్యుడు జనార్ధన్ రెడ్డి, రూరల్ జిల్లా నాయకుడు మల్లికార్జున్, అసెంబ్లీ కో-కన్వీనర్ పి. శివాజీ రాజు, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు బూరుగుపల్లి అశోక్, కొంపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి మధు, కోశాధికారి మహేందర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ ప్రారంభంతో మైసమ్మగూడ పరిసరాల యువతికి శిక్షణ, వసతి వంటి అంశాల్లో అభివృద్ధి అవకాశాలు మెరుగవుతాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



హాస్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా.. మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్



హాస్టల్ ప్రారంభోత్సవ సమయంలో ప్రముఖ నేతలు.. ఈటల, వెంకటేష్,మల్లారెడ్డి

# ఘనంగా కాంగ్రెస్ నాయకులు గనేమోని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు...



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు గనేమోని శ్రీనివాస్.

**పరిగి. మేజర్ న్యూస్ (జులై 05)** పరిగి పట్టణ కాంగ్రెస్ నాయకులు గనేమోని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోషల్ మీడియా ద్వారా, ఫేస్ బుక్, వాట్సప్, ఫోన్ కాల్ ద్వారా స్నేహితులు, శ్రేయోబిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరి కొందరు నాయకులు నేరుగా ఆయన స్వగృహానికి వెళ్లి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువనాయకులు శ్రీనివాస్ భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రజా నాయకుడిగా ప్రజల్లో ఉంటూ ప్రజా సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ కుడుముల యాదయ్య, నాయకులు కౌన్సిలర్ మల్లేష్ యాదవ్, మనోహర్ రెడ్డి, మహమ్మద్, రిటైర్డ్ ఆర్మీ లింగమయ్య, భాను చందర్, మున్సిపల్ ఉద్యోగులు శాసలి మహేందర్, శేఖర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కుడుముల యాదయ్య.

# నర్సయ్య కాలనీలో విస్తృత శుభ్రత కార్యక్రమాలు

## ● కమిషనర్ వెంకట్ రెడ్డి నేతృత్వంలో మొక్కల పంపిణీ, వ్యాధులపై అవగాహన

కీసర,మేజర్ న్యూస్,(జూలై 6): వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం నర్సయ్య కాలనీలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో శుభ్రత, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. కాలనీలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై ప్రజలకు సమాచారం ఇచ్చారు. వనమహోత్సవాన్ని పురస్కరించుకుని 13వ వార్డులో 130 మొక్కలు పంపిణీ చేశారు. ఇంటింటికీ తడి, పొడి వ్యర్థాలను వేరు చేయాలన్న సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. వీధికుక్కలు, పెంపుడు జంతువుల నియంత్రణకు ఏబీసీ కార్యక్రమంపై ప్రచారం నిర్వహించారు.

వాణిజ్య లైసెన్సుల మంజూరు, భువన్ సర్వే ఆధారంగా ఆస్తుల నమోదు, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన, పబ్లిక్ టాయిలెట్ల తనిఖీలు చేశారు. భూగర్భ మురుగునీటి కాలువల్లో చెత్త తొలగింపు, రోడ్ల ఇరుపక్కల పొదల తొలగింపు, మెయిన్ రోడ్డులో గుంతల పూడ్చే పనులు చేపట్టారు. మొరం, సీసీతో రోడ్ల మరమ్మత్తులు చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతి వార్డులో శుభ్రతా కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నాం. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేలా ప్రతిరోజూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వనమహోత్సవం, తడి-పొడి చెత్త వేరు చేయడం, ఏబీసీ కార్యక్రమంపై స్పష్టమైన దృష్టితో ముందుకు వెళ్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ డీఈఈ బాల మురళి, మేనేజర్ ఏ. వెంకటేశం, కార్యాలయ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# సరైన ఓటర్ లిస్టు నిర్మాణంలో బి.ఎల్.ఓ లదే కీలక పాత్ర

## - నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి సుధీర్



**ధారూర్,మేజర్ న్యూస్ (జూలై 5):**
మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు,ఈఆర్ఓ 55-వికేబి ఏ.సి సుధీర్ సమక్షంలో బిఎల్ఓ సూపర్వైజర్లకు,బిఎల్ఓ లకు ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు.అడిషనల్ కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిబంధనలు బిఎల్ఓ ల నియామకం,ప్రస్తుత పరిస్థితులలో మార్పులు చేర్పులు,క్షేత్రస్థాయిలో ఓటర్లతో మాట్లాడే విధానం,సార్వజనీన వయోజన ఓటు హక్కు మున్నగు అంశాలను మార్గదర్శనం చేశారు.వీటన్నిటిని ప్రొజెక్టర్ సహాయంతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇవ్వడం జరిగింది.

ఈ శిక్షణలో ముఖ్యంగా బీఎల్ఓ లందరిని వివిధ రకాల ఫారములు తీసుకొని పూరించడం జరిగిందన్నారు. దాంతోపాటు రోల్ ప్లే ల ద్వారా క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి సమస్యలన్నిటిని ప్రతిబింబిస్తూ చేయించడం జరిగింది అని తెలియజేశారు.ముఖ్యంగా ట్రైనింగ్ అనేది నాలుగు సెషన్లలో నిర్వహించబడింది. చివరగా శిక్షణలో గూగుల్ ఫామ్ ద్వారా పరీక్షలు నిర్వహించి వాటి ద్వారా సర్టిఫికెట్లను కూడా పొందడం జరిగింది.ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎఈఆర్ఓ సాజిదా బేగం,ఎలక్షన్ నాయబ్ తాసిల్దార్ అనిత,ఎంపీడీవో నరసింహులు, మాస్టర్ ట్రైనర్లు పాండు,నాగరాజు, నటరాజ్, నరసింహారాజు, ఆర్ఐ స్వప్న దేవేందర్ రెడ్డి, మండలంలోని బిఎల్ఓ సూపర్వైజర్లు,బిఎల్వోలు పాల్గొన్నారు.

# కెవిపిఎస్ జిల్లా స్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

## ● ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరుతో ప్రస్తుతం ఉన్న గురుకులాలను ఎత్తివేయడం మానుకోవాలని
## ● కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య

**యాలాల మేజర్ న్యూస్ :(జూలై 05)** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులు జూలై 10,11,తేదీలలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్నాం. ఈ క్లాసుల జయప్రదానికి విరివిగా హార్దిక,ఆర్థిక సహకారాన్ని అందించి శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య కోరారు.కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీస్) సామాజిక శిక్షణ తరగుతులు జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్కయ్య మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఎన్నికలలో ఇచ్చిన అంబేద్కర్ అభయహస్తం,రాజీవ్ యువ వికాసం,సంక్షేమ పథకాలకు జాడే లేదన్నారు.ఎన్నో ఆశలతో ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం దళిత యువకులు ఎదురు చూస్తున్నారని,ఏ ఒక్క పథకం అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. ఇంటిగ్రెటెడ్ స్కూల్స్ పేరుతో ప్రస్తుతం ఉన్న గురుకులాలను ఎత్తివేయడం మానుకోవాలని అన్నారు.నాణ్యమైన విద్యా,వైద్యం అందరికి ఉచితంగా అందించాలని కోరారు.జూలై 10,11తేదీల్లో వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే క్లాసులకు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 600 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు,క్లాసులకు ముఖ్య అతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబుతో పాటు రాష్ట్ర,నాయకులు హాజరై క్లాసులు బోధించనున్నట్లు వారు తెలిపారు,ఈ సమావేశంలో కెవిపిఎస్ నాయకులు బస్వరాజ్, కృష్ణ,మల్లేశం, మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.



# నాగార్జున స్కూల్లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

## విద్యార్థుల్లో దాగి ఉన్నా సృజనాత్మకతను గుర్తించాలి







బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 05): మీర్ పేట్ లోని నాగార్జున మాంటిసోరి ఐఐటి ఓలింపియాడ్ స్కూళ్లలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ ల్లో ఉన్న పాత విద్యార్థులు కొత్తగా వచ్చిన విద్యార్థుల చిన్నారులను కలిసిమెలిసి ఉత్సాహంగా, ఉల్లాసంగా నృత్యాలు చేసి పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా నాగర్జున విద్య సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి హాజరై ఆయన మాట్లాడారు... నూతనంగా వచ్చిన విద్యార్థులు తేలికగా ఇతర విద్యార్థులతో కలిసిపోయి కొత్త వాతావరణానికి అలవాటు పడడానికి ఈ వేడుకలు ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను గుర్తించి వారికి ఇష్టం ఉన్న రంగాలలో ప్రోత్సహించాలని ఆయన సూచించారు. విద్యార్థికి విద్యతోపాటు చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి తమ విద్యా సంస్థల్లో అధిక ప్రాధాన్యం ఇస్తామని విఠల్ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా మా పాఠశాలలో ఆధునిక వసతులతో కూడిన కంప్యూటర్, సైన్స్ ల్యాబ్ లతోపాటు ఆడియో విజువల్ థియేటర్లను విశాలమైన ఆట స్థలాలను ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.విజయ్ కుమార్, ఇన్చార్జి దుర్గ, రాధిక, సంధ్య, ప్రశాంతి ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు జూనోటిక్ వ్యాధిపై అవగాహన

### –మండల పశువైద్యాధికారి డా.వి.శిరీష



చేవెళ్ల, మేజర్న్యూస్ (జూలై 5) : జూనోటిక్ వ్యాధి జంతువుల నుంచి మనుషులపై ప్రభావం చూపుతుందని మండల పశువైద్యాధికారి డా.వి.శిరీష అన్నారు. జూనోటిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని పల్గుట్ట గ్రామంలో పాడి రైతులకు జూనోటిక్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... జూనోటిక్ వ్యాధుల ప్రమాదంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రతి ఏడాది జూలై6న జూనోటిక్ దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. జూనోటిక్ వ్యాధి అంటు వ్యాధులని, ఈ వైరస్, బాక్టీరియా పరన్నజీవులని, జంతువుల నుంచి మానవులకు, మానవుల నుంచి జంతువులకు సోకుతుందని తెలిపారు. మూగజీవాల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం రైబిస్ వ్యాధిపై అవగాహన కల్పించారు.పెంపుడు కుక్కలకు, పిల్లలకు యాంటీ రైబిస్ వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. ఈకార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఫ్రాంక్లిన్ రౌండ్ టేబుల్ టెంపుల్టన్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అద్భుతం

### మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి





గండిపేట్ మేజర్ న్యూస్ (జులై 05) ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ రౌండ్ టేబుల్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సహాయం వెలకట్టలేనిదని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ రౌండ్ టేబుల్ నిర్మించిన నూతన అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం కార్యక్రమానికి మాజీ డిప్యూటీ మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదర్ షాకోట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛంద సంస్థ లు ముందుకు వచ్చి అదనపు తరగతు గదులను నిర్మించడం చాలా గొప్ప విషయమని అన్నారు. తమ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసినందుకు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమములో ముఖ్య అతిథులు ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ప్రతినిధులు బ్రెయిన్ ఏక్స్ , రౌండ్ టేబుల్ ప్రతినిధులు నిర్మల్ మాజీ కార్పొరేటర్ లు సంతోషి రాజి రెడ్డి , పుష్ప శ్రీనివాస్ రెడ్డి , గండిపేట మండల విద్యాధికారి విజయ్ కుమార్ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు కవిత , ప్రధాన ఉపాధ్యాయులు సైది రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు అమలుపై ఆలస్యం ఎందుకు

★విద్య వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేశాడు

★జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి



మహేశ్వరం,మేజర్న్యూస్(జూలై5): కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని ,42 శాతం రిజర్వేషన్లు అమలుపై ఆలస్యం ఎందు కుకని జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు.శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్ఎన్ రెస్టారెంట్ లోబీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ జిల్లా బీసీ నాయకుల ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు పై ఆలస్యం చేస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ స్తానిక సంస్థల ఎన్నికలల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకపోతే కాంగ్రెస్ పార్టీ నాయకులను,మంత్రులను గ్రామాలల్లో తిరగనివ్వమన్నారు.ఎన్నికల సమయంలో ఉదయ్ పూర్,కామారెడ్డి డిక్లరేషన్ హామీలను మరిచిపోయిందన్నారు.రాహుల్ గాంధీ హామీలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల మాటలకు పొంతన లేదన్నారు.సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ పార్టీ అమలు చేయడం లేదన్నారు.రాష్ట్రంలో విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నడన్నారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలు నష్టపోతున్నారన్నారు.బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో కోటి సభ్యత్వాలను చేపడుతున్నామన్నారు.బీసీ ఉద్యమాన్ని గ్రామ స్థాయిలోకి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ బీసీ కమిషన్ సభ్యుడు ఆచారి,బీసీ రాజ్యాధికార సమితి నాయకులు కర్నాటి మనోహర్,పద్మావతి,దుర్గేష్, యుగేందర్,రవి యాదవ్,బొమ్మ నరేంద్ర, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 11న వైద్య ఆరోగ్యశాఖ మంత్రిచే మాడ్గుల సిహెచ్ సి భవన నిర్మాణానికి శంఖుస్థాపన

### వివరాలు వెల్లడించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్ రెడ్డి



మాడ్గుల, మేజర్ న్యూస్ ( జూలై 05): మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని రూ. 12.70 కోట్ల రూపాయలతో 30పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్ గా మారుస్తూ ఈ యేడాది మార్చి 20న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్ సి మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సిహెచ్ సి భవన నిర్మాణ పనులకు ఈ నెల 11న ఉదయం 10-30 గంటలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా చేతులమీదుగా శంఖుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే ఈ కార్యక్రమానికి మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు , కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఏఎమ్ సి మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి కోరారు.

# 4వ డివిజన్ శేషాద్రి నగర్ లో సర్వసభ్య సమావేశ నివేదిక

### కాలనీవాసుల ఐక్యమత్యంతో ముందుకు సాగుదాం...



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 05): బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాలుగవ డివిజన్ శేషాద్రి నగర్ కాలనీలలో పార్క్ ల గురించి సర్వసభ్య సమావేశం సభ్యులందరి సమక్షంలో నిర్వహించడం జరిగింది. కాలనీ ఫౌండర్ గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. మిగతా బాడీ సభ్యులు ఉపాధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి ఇతర సభ్యులని నూతన అధ్యక్షులతో సంప్రదించి తదుపరి సమావేశంలో ప్రకటించనున్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కాలనీవాసులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో పెండింగ్లో ఉన్న రోడ్డు పనులు త్వరగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధి దిశగా నూతన కమిటీ చురుకుగా పనిచేస్తుందని ఆశించారు. కాలనీవాసుల ఐక్యమత్యంతో ముందుకు సాగుతున్న ఈ దశలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కాలనీవాసులను రాఘవేందర్ రెడ్డి కోరారు.

# రేపు బాలాపూర్ చౌరస్తాలో వి ఎస్ కేర్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభం




బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 05):మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన వి ఎస్ కేర్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీలకతీతంగా నేతలు పాల్గొంటారనీ, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ ప్రదీప్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి , మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందేల శ్రీరాములు యాదవ్ మాజీ మేయర్లు పారిజాత నర్సింహారెడ్డి, దుర్గ దీప్ లాల్, డిప్యూటీ మేయర్లు తీగల విక్రమ్ రెడ్డి, ఇబ్రనీ శేఖర్ హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని హాస్పిటల్ ఫీజులు నిరుపేదకు అనుకూలంగా ఉండేటట్లు హాస్పిటల్ యజమాని, డైరెక్టర్లు ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ ప్రారంభోత్సవాన్ని ప్రతి ఒక్కరు హాజరుకావాలని నా వారు కోరారు.